తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
నల్లగొండ - సూర్యాపేట యాదాద్రి భువనగిరి
NALGONDA-SURYAPET YADADRI BHUVANAGIRI
బుధవారం, 23 అక్టోబర్ 2024





## ఆదానీ అంబుజా సిమెంట్ కంపెనీ రద్దు చేయాలని కలెక్టర్ కార్యాలయంముందు ధర్నా

### కలెక్టర్ కి వినతి పత్రం అందచేసిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రామన్న పేటలో ఎట్టి పరిస్థితుల్లోనూ

మిగతా 2లో..

## ప్రభుత్వాలు మారిన మారని విద్యార్థుల తలరాతలు

### జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్



నల్గొండ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి)
ప్రభుత్వాలు మారిన విద్యార్థుల తలరాతలు మారడం లేదని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ అన్నారు.పెండింగ్లో




ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లని తక్షణమే విడుదల చేయాలని అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్కార్జిలని పెంచాలని బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ తో జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ లని స్కాలర్షిప్లని తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్ సి,ఎస్ టి,బి సి,ఈ బి సి,మైనారిటీ విద్యార్థుల గత రెండు సం. ఫీజుల బకాయిలు 3 వేల కోట్లు వెంటనే చెల్లించాలని ఇంజనీరింగ్ పి.జి. డిగ్రీ-ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే బీసీ /ఈ బీసీ విద్యార్థులు పూర్తి ఫీజులు మంజూరు చేయాలన్నారు. విద్యార్థులకు సంవత్సరం కు 20 వేల స్కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి మంజూరి చేయాలన్నారు.పూర్తి డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోలగోని వెంకటేష్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, బీసీ విద్యార్థి సంఘం

మిగతా 2లో..



# మెడి"కల్".. షాపులు



### పేరొకరిది.. షాప్ మరొకరిది

ఇటీవల ఓమహిళ విపరీతమైన తలనొప్పితో రావడంతో మెడికల్ షాప్ లో మాత్ర కొనుక్కుని వేసుకుంది. రెండుగంటల తర్వాత ఆమెకు వాంతులు కావడంతో ఆస్పత్రికి తరలించారు. సకాలంలో డాక్టర్ వద్దకు తీసుకపోవడంతో ప్రాణాపాయం నుంచి బయటపడింది. దీనికి షాపులో పనిచేసే వ్యక్తి బీఫార్మసీ చేసిన వ్యక్తి కాకపోవడం అవగాహన లేకపోవడంతో నల్లగొండ జిల్లాలోనినాగార్జునసాగర్ ,మిర్యాలగూడ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో మెడికల్ షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు..ఓపక్క మందులదుకాణం, మరోపక్క క్లినిక్ ను నడిపిస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు.

- -అద్దెసర్టిఫికేట్లతో వ్యాపారం
- -పరిజ్ఞానం లేనివారితో విక్రయం
- -పట్టించుకోని "ప్రిస్క్రిప్షన్"నిబంధనలు
- -పత్తాలేని డ్రగ్ అధికారులు
- -మామూళ్ల మత్తులో ప్రజారోగ్యానికి తూట్లు

నిడమనూరు,అక్టోబర్22(ప్రజాజ్యోతి):
కార్పొరేట్ ఆస్పత్రికి వెళ్తే ఖర్చు ఎక్కువందని ఇక్కడికి వచ్చేపేద రోగులను అర్హతలేని వైద్యులతో పరీక్షలు నిర్వహిస్తూ వారి ఆరోగ్యంతో ఆటలాడు కుంటు న్నారు. అద్దె సర్టిఫికేట్లతో లైసెన్స్ తెచ్చుకుని పరిజ్ఞానం లేని వ్యక్తులతో మందులు విక్రయం చేపడుతున్నారు. మిర్యాలగూడ ,హాలియ పట్టణాల్లో ఇలాంటి వందలసంఖ్యలో ఉన్నాయి. ముఖ్యంగా బస్తీలు,శివారు ప్రాంతాల్లో విచ్చలవిడిగా నడుస్తున్నాయి. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు అందించాలనే ప్రభుత్వ నిబంధన ఉన్నా దానినెవరూ పట్టించుకోవడం లేదు. తమకున్న బాధను చెప్పి మందులడిగిన వారికి నకిలీవి అంటగడుతూ పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు. అలాగే జనరిక్ మందులపై సైతం ఎక్కువ ధరకు విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడున్నారు. అగిడిన వారికి తప్పరశీదులను కూడా ఎవరికీ ఇవ్వడం లేదు. వీటన్నింటిని పట్టించుకోవాల్సిన డ్రగ్ ఇన్స్పెక్టర్లు పత్తా లేకుండా పోతున్నారు.

-పేరొకరిది.. షాప్ మరొకరిది..

మెడికల్ షాపు ఏర్పాటు చేయాలంటే ఫార్మసీ సర్టిఫికేట్ అవసరం

మిగతా 2లో..




## ఫీజు బకాయిలు విడుదల చేయాలని యాదాద్రి కలెక్టరేట్ ముట్టడి

### వేలాది మంది విద్యార్థులతో దద్దరిల్లిన కలెక్టరేట్

### పోలీసులకు విద్యార్థులకు తోపులాట రణరంగంగా మారిన కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)
భువనగిరి కలెక్టరేట్ %ూజ,ూ, దీజ,జుదీజ%, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి 7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి
బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలోయాదాద్రి కలెక్టరేట్ ముట్టడించిన వేలాది మంది విద్యార్థులు రాలిగా వచ్చే తరుణంలో పోలీసులకు విద్యార్థులకు తోపులాటతో కలెక్టరేట్ రణరంగంగా మారింది ముఖ్య నాయకులతో డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే విడుదల చేయాలి

మిగతా 2లో..

# మెడి"కల్"..షాపులు

మొదటిపేజీ తరువాయి..

ఉంటుంది. ఆసర్టిఫికేట్ ఆధారంగా అధికారులు లైసెన్స్ జారీ చేస్తారు. వైద్యం వ్యాపారంగా మారిన క్రమంలో కొంతమంది ఫార్మసీ చేసి ఉన్నత చదువులు చదివేవారికి సం బంధించి ఫార్మసీ సర్టిఫికేట్లను అద్దెరూపేణ తీసు కుని లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. సర్టిఫికేట్ లో ఉన్న పేరుతోనే లైసెన్స్ మంజూరవుతుంది. సదరు ఫార్మాసిస్టు షాపులో తప్పనిసరిగా ఉండి మందులు విక్రయించాల్సి ఉంటుంది. కానీ నగరంలోని చాలాషాపుల్లో అవగాహన లేనివారి తో మందులను విక్రయిస్తున్నారు.

**–చెలామణిలో నకిలీ..**

మెడికల్ షాపుల్లో మార్కెట్ ముందుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో,నాణ్యతా లోపంతో తయారు చేసిన వివిధ రకాల మందులను అమ్మేహెూల్ స్సేలర్లు అతితక్కువ ధరపై వీటిని రిటైలర్లకు సరఫరా చేస్తున్నారు.



ఈమం దుల ధరలు వారికి అసలు ధరకంటే 70శాతం నుంచి 50శాతం వరకు తక్కువతో సరఫరా అవుతాయి. వీటిని బ్రాండెడ్ మందుల ధరతో రోగులకు అంటగడుతున్నారు. ఈమందులనే డాక్టర్లు రాసేలా వారికి నజరానాలు అందిస్తున్నారు. వాస్తవానికి మెడికల్ షాపులకు సరఫరా అయ్యే మం దులలో కొన్ని ముఖ్యమైన ముందులు "షెడ్యూల్ హెచ్' హెచ్చరికలతో సరఫరా అవుతాయి. అలాంటి మందులను డాక్టర్ ప్రిస్కిప్షన్ ఉంటేనే విక్రయించాలి. ఈమేరకు రిజస్టర్ మెయింటెయిన్ చేస్తే కొనుగోలు చేసిన మందులు ప్రతిరోజూ రిజిస్టర్ లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఎలాంటి ప్రత్యేక రిజిస్టర్లు మెయింటెన్ చేయడంలేదు. కొన్ని మెడికల్ షాపుల్లో రాత్రి షాపు మూసే ముందు కొన్నిమందులకు సంబంధించి బిల్లులు కట్ చేస్తూ నిబంధనల నుంచి తప్పించుకుంటున్నారు.

**–తూతూమంత్రంగా తనిఖీలు..**

నిత్యం మెడికల్ షాపులను తనిఖీలు చేయాల్సిన ఔషద నియంత్రణ శాఖ అధికారులు,యేడాదికి ఒక్కసారి కూడా తనిఖీ చేయడం లేదు. ప్రతి మూడు నెలలకోసారి, అరునెలలకు, ఏడాదికి మామూల్లు అందుతుండటంతో చూసి చూడనట్లుగా వ్యవహారిస్తున్నారు. అన్ని సక్రమంగా ఉంటే అధికారులు మామూళు ళ్ళ ఎందికిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## విద్యార్థులకు "విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకంపై" వ్యాసరచన పోటీలు

నడిగూడెం, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి : నడిగూడెం మండల కేంద్రంలో గల స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా




విద్యార్థులకు "విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అనే అంశంపై" వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ మంచి విషయాలకు మొబైల్ ఫోను ను వినియోగించాలన్నారు. మొబైల్ ఫోన్ ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చని వాటి ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. మొబైల్ ఫోన్ వాడకంతో వచ్చే లాభాలు జరిగే నష్టాలను వివరించారు. అవసరాలకు అనుగుణంగా మొబైల్ ఫోన్స్ వినియోగించాలన్నారు. ఈ వ్యాసరచన పోటీలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలని యాదాద్రి కలెక్టరేట్ ముట్టడి

మొదటిపేజీ తరువాయి..

చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి జీవో నెంబర్ 29 ను రద్దు చేసి రాష్ట్రంలో విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి దక్కింది వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలి ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి, స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి,





ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 ల ఉద్యోగాలను భర్తీ చేయాలి స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కొనడానికి డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉ ండవా మూసిల మురికి తీయడానికి □ లక్ష50 వేల కోట్లు ఉంటాయి భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లు రావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం

యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి

ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు ఈ సమావేశంలో వట్టెం మధు ,కరుణాకర్ రెడ్డి, ఎత్తరి చందు,భూక్య బాలాజీ నాయక్,నల్ల గుణవర్ధన్,విజ్ఞాన్, జస్వంత్,ఉపేందర్,మనసా, శంకర్,నవీన్,వాసు, శిరీష, రమాదేవి ఉషాశ్రీతదితరులు పాల్గొన్నారు,

## ఆదానీ అంబుజా సిమెంట్ కంపెనీ రద్దు చేయాలని కలెక్టర్ కార్యాలయంముందు ధర్నా

మొదటిపేజీ తరువాయి..

సిమెంట్ కంపెనీ ఎర్పాటు చేయనివ్వంప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సిమెంట్ కంపెనీ ప్రాణం పోయినా ఇటుక కూడా నిర్మాణం కానివ్వం రేపు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ జరగనివ్వం రామన్నపేట ప్రజలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది ఈ ప్రాంతం లోని ప్రజలు మొదటి నుండి వ్యవసాయం కులవృత్తి చేసుకునే వారు సిమెంట్ కంపెనీ ఏర్పాటు వలన కులవృత్తుల పై తీవ్రమైన ప్రభావం ఉంటుంది కేసీఆర్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అందులో భాగంగానే ఈ రామన్న పేట ప్రాంతానికి సాగు నీటిని ఇచ్చే మూసి కాలువను మెరుగుపరిచి రైతులకు సాగు నీటిని ఇచ్చారుఈ కాంగ్రెస్ ప్రభుత్వం పెద ప్రజల సంక్షేమాన్ని మరిచి కంపెనీ యాజమాన్యం తో కుమ్మక్కై వేల కోట్ల రూపాయల చేతులు మారి ప్రజలను ఇబ్బందుల పాలు చేసేవిధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందిఅధికారులు రేపు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యమాన్ని వెంటనే రద్దు చేసి , ఈ ప్రాంతం లో సిమెంట్ కంపెనీ వల్ల జరిగే నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కంపెనీ అనుమతి రద్దు చేయాలి ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వాలు మారిన మారని విద్యార్థుల తలరాతలు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ ,జక్క నాగేశ్వరరావు, విద్యార్థి సంఘం నాయకులు పొగాకు రవికుమార్ ,బచ్చనబోయిన సాయికుమార్ యాదవ్, చింతల విజయకుమార్ ,బచ్చనబోయిన రాజు యాదవ్,తరుణ్ కుమార్ యాదవ్ ,మహేష్, మణికంఠ,స్వామి, శ్రీకాంత్,మహేందర్,అని కుమార్,ఫణి కుమార్,గణేష్ ,పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి పంపిణీ సక్రమంగా నిర్వహించాలి

ఆలేరు, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి): మెరుగైన మంచినీటి పంపిణీ ద్వారా ప్రజలకు ఆరోగ్యం సమకూర్చిన వారవుతామని జిల్లా సీఈవో ఎన్ శోభ రాణి అన్నారు. మంగళవారం ఆలేరు మండల కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మంచినీరు కలుషితం కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచినీటిని అందరూ వినియోగిస్తున్న నేపథ్యంలో వాటిని నిరంతరం పరీక్షిస్తూ ఉండాలని, సమస్యలు తలెత్తితే ఉ న్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంపీడీవో స్వచ్ఛ ఆంజనేయ ప్రసాద్, మోట కొండూరు మండలాల ఎంపీ ఓలు, ఏఈలు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన విద్యా కమిషన్ సలహా కమిటీ

యాదాద్రి భువనగిరి (ప్రజాజ్యోతి) : తెలంగాణ విద్యా కమిషన్ ని నియమిస్తూ నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వానికి యాదాద్రి భువనగిరి జిల్లా బాలల హక్కుల వేదిక కార్యదర్శి



పురుషోత్తం ధన్యవాదాలు తెలుపుతూ పల్లెల నుండి పట్టణాల వరకు దేశ విదేశాల్లో అనేక రకాల కార్యక్రమాలు చేస్తూ బాలల హక్కుల కోసం బాల కార్మికుల నిర్మూలన కోసం బాల్యవివాహాల నిర్మూలన కోసం బడి బయట ఉన్న పిల్లల కోసం బంగారు భవిష్యత్తు బాటలు వేసిన ఎం వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్ వెంకట్ రెడ్డి నీ నియమించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు విద్య పట్ల ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల పట్ల వెంకట్ రెడ్డి యొక్క సలహాలు సూచనలు తెలంగాణ ప్రభుత్వం తీసుకొని విద్యాశాఖను బలోపేతం చేయాలని కోరడం జరిగింది.

## పంచాయితీ సెక్రటరీ జిల్లా ఫోరం అద్యక్షుడుగా పిడమర్తి ఇంద్రబాబు

హుజూర్ నగర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) తెలంగాణ పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరమ్ (టీఎన్జీవో ) అనుబంధం




సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పిడమర్తి ఇంద్రబాబు ఎన్నికయ్యారు. టీఎన్జీవో కార్యలయం సూర్యాపేట లో మంగళవారం జరిగిన సమావేశం లో ఎన్నిక జరిగింది. పిడమర్తి ఇంద్రబాబు ప్రస్తుతం హుజూర్ నగర్ నియోజకర్గంలో గరిడేపల్లి మండలం గానుగబండ పంచాయితీ సెక్రటరీ గా పని చేస్తున్నారు. ఇంద్రభాబు టీఎన్జీవో అనుబంధ పంచాయితీ సెక్రటరీ పోరం జిల్లా అధ్యక్షులు గా ఎన్నిక కావడం పట్ల పంచాయితి కార్యదర్శులు, నియోజకవర్గ ఎమ్ అర్ పి ఎస్ నాయకుల హర్షం వ్యక్తం చేశారు.

## మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు అందుకున్న బండి రాజుల శంకర్

ఆలేరు, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి): విద్యారంగంలో విశిష్ట సేవలందించినందుకు ఆలేరు పట్టణముకు చెందిన రామకృష్ణ విద్యాలయం ప్రధాన ఆశ్చర్యలు బండి రాజుల శంకర్ కు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ చే మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు



2024 ఎంపికయ్యారు. మంగళవారం హైదరాబాదు తెలంగాణ సారస్వత పరిషత్ లో జరిగిన మహాత్మా గాంధీ జయంతి ముగింపు ఉత్సవాలలో బండి రాజుల శంకర్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విధాన పరిషత్ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ చేతుల అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ బి చంద్రకుమార్, సుప్రీంకోర్టు న్యాయవాది డిఎల్ పాండు, సంస్థ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ రవితేజ తదితరులున్నారు.

# మా గుజ్జ గ్రామానికి బస్సులు నడపండి సార్

### దశాబ్దాల నుంచి నడుస్తున్న బస్సులు బంద్ అయ్యాయి

### మాజీ డిసిసిబి డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది అంటే సంతోషపడ్డాం. కానీ దశాబ్దాలుగా నడుస్తున్న ఆర్టీసీ




బస్సులు ప్రస్తుతం మా గ్రామానికి రావడం లేదని సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి గత 30 ఏళ్లకు పైగా ఆర్టీసీ బస్సులు ప్రయాణికులను చేరవేస్తూ ఉండేది. అక్కడే నైట్ హోల్ట్ బస్సు ఉండేది. గుజ్జ గ్రామంలో పండే పలు రకాల వాణిజ్య పంటలను ఉదయాన్నే రైతులు, వ్యాపారులు బస్సులో హైదరాబాదుకు తీసుకువెళ్లి అమ్మేవారు. ప్రతిరోజు రెండు మూడు సార్లు హైదరాబాద్, చౌటుప్పల్ ,మునుగోడు, నల్లగొండ వైపు బస్సులు తిరిగేది. ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే కాలేజీ, పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు, పనుల నిమిత్తం వెళ్లే ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండేది. నార్కట్పల్లి, నల్లగొండ ఆర్టీసీ డిపోల నుంచి బస్సులు గుజ్జా గ్రామానికి వచ్చి వెళ్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా రవాణా సౌకర్యం కలిగి ఉండేది.

**గత 15 రోజులుగా బస్సులు రావడం లేదు..**

గత 15 రోజులుగా గుజ్జ గ్రామానికి ఆర్టీసీ బస్సులు రావడంలేదని మాజీ డిసిసిబి డైరెక్టర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్ అన్నారు. ఎన్నో ఏళ్లుగా హైదరాబాదు నుంచి వచ్చే బస్సు లు చౌటుప్పల్, గుజ్జ గ్రామం మీదుగా మునుగోడు, నల్లగొండ వరకు నడిచే బస్సులన్నీ బంధు అయ్యాయని వివరించారు. గుజ్జ గ్రామం నుంచి చౌటుప్పలకు 18 కిలోమీటర్ల దూరం ఉంటుందని, మునుగోడుకు 14 కిలో మీటర్లు, కిష్టాపురం నుంచి ఉదయం ఏడుపు 11 కిలోమీటర్ల దూరం ఉంటుందని తెలిపారు. అన్ని మండల కేంద్రాలకు దూరంగా గుజ్జా గ్రామం మధ్యలో ఉండటం వలన ప్రజలకు విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల సౌకర్యం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే గుజ్జ గ్రామానికి ఆర్టీసీ బస్సులను నడిపించి ప్రజల విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని సుదర్శన్ ఆర్టీసీ అధికారులను కోరారు.

# బిజెపి ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలి

### -సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుల తుమ్మల వీరారెడ్డి

నార్కట్ పల్లి అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి) గత పది సంవత్సరాల నుండి బిజెపి దేశ ప్రజలకు ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలని రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆ శాఖ 15వ మహాసభ దండు రవి గారి అధ్యక్షతన వినాయక గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. మోడీ భారతదేశానికి కీర్తి ప్రతిష్ట ఏం చేశాడో చెప్పాలని రైతులు పండించిన పంటకు గిట్టుబాటుధర ప్రకటించాలని వ్యవసాయ రంగంలో 60 లక్షల కోట్ల రూపాయలు ఆదాయం మోడీ ప్రభుత్వం అకౌంట్లో ఉందని నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 370 రోజులు రైతులు ఢిల్లీలో ధర్నా నిర్వహించారని ఆ పోరాటంలో రైతులు 700 మంది మరణించారని ఆ పోరాటంలో రైతులు విజయం సాధించారని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తుందని బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 80 కార్మిక చట్టాలను రద్దు చేశారని రద్దు చేయడం వలన కార్మికులకు పూర్తిగా నష్టం జరుగుతుందని ఎల్ఐసిని ప్రవేట్ శక్తులకు కట్టపెట్టడం రైల్వే రంగాన్ని 47% ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం 27 రకాల ప్రభుత్వ బ్యాంకులను కార్పొరేట్ లో విలినం చేయడం యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఇవ్వలేదని దేశంలో హిందూ ముస్లింల మధ్యన చిచ్చు పెడుతున్నారని ఎస్ సి ఎస్టి మైనారిటీలపై మహిళలపై దాడులు పెరిగాయని ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం పెడరల్ రాజ్యాంగ విరుద్ధమని అంబానీ ఆదాని ఆదాయం పెరిగిందని ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై జరిగే దాడులు ఆపాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 6 గ్యారంటీల్ని అమలు చేస్తామని చెప్పడం జరిగింది కానీ ఇంతవరకు రైతు భరోసా విడుదల చేయాలని ఇందిరమ్మ ఇండ్లు అన్నారు ఈ



కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, చింతపల్లి బయన్న కుమ్మరి శంకర్ దండు శంకర్ అంతటి సత్యనారాయణ దండు శంకరయ్య బొల్లెదు సైదులు చలపతి రెడ్డి శ్రీను హుస్సేన్ భాష ఎనుగుల శంకర్ నంద్యాల నర్సిరెడ్డి మాడగొని సైదులు శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి -నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

### -సిఎం రిలీఫ్ ఫండ్ రూ. 15వేల చెక్ పంపిణీ

నిడమనూరు,అక్టోబర్22(ప్రజాజ్యోతి): ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ అన్నారు.మంగళవారం సోమారిగూడెం గ్రామానికి చెందిన కర్ణాకర్ కు రూ.15వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్



మంజూరైంది.మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను లబ్దిదారుడు కర్ణాకర్ కు నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యరిత్య ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా నిరుపేద ఆడబిడ్డలకు ప్రభుత్వం అందజేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ పథకాలు కొంత ఆసరా కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండా శ్రీనివాస్ రెడ్డి, చెరక శ్రీను, సింగం కర్ణాకర్ , సింగం రామలింగయ్య , సత్యనారాయణ, తదితరులు,పాల్గొన్నారు.

## మూడో వార్డ్‌లో తీరనున్న లో ఓల్టేజ్ సమస్య

### -నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) గత కొన్ని రోజులుగా హుజూర్ నగర్ పట్టణంలోని మూడో వార్డ్



లో లో ఓల్టేజ్ సమస్య అధికంగా ఉండడంతో ప్రజల అవసరాల నిమిత్తం మంగళవారం నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటుచేసి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, ఏ ఈ రాంప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ మూడోవ వార్డ్ లో నూతనంగా జరుగుతున్న ఇంటి నిర్మాణాలను దృష్టిలో ఉంచుకొని నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందనీ నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో చైతన్య కాలనీ,కామిశెట్టి నగర్ లో కొంత భాగానికి పాటుగా గణేష్ నగర్ లో నో వోల్టే సమస్య పూర్తిగా తీరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ జగదీష్, అసిస్టెంట్ లైన్ మెన్,హెల్పర్ లతో పాటు 25వ వార్డ్ కంటెస్టెడ్ కౌన్సిలర్ సులువ చంద్రశేఖర్, 14వ వార్డు,15వ వార్డు ల ఇన్చార్జి లు కోలపూడి యోహాన, దగ్గుపాటి బాబురావులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న డిఎ, పి ఆర్ సి మంజూరు చేయాలని

### నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయుల నిరసన

ఆలేరు, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి): పెండింగ్ లో ఉన్న డిఎ, పి ఆర్ సి, పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు



నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా బాధ్యులు దూదల వెంకటేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలో ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయని, పిఆర్సి అమలులో జాప్యం సాధారణంగా మారిపోయిందని, ఉపాధ్యాయులు ఆర్థికంగా ప్రతిసారి నష్టపోతున్నారని అన్నారు. ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తే రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఫలితం అనుభవిస్తారని అన్నారు. ఎన్ని నిరసన కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల, స్కూల్ అసిస్టెంట్ రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి నరేంద్ర స్వామి, ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య, రావుల సత్యనారాయణ రెడ్డి, ఆర్ సైదులు, పరమేష్, మేఘరాజు, శంకర్ రెడ్డి, జి సైదులు, సత్యనారాయణ, శ్రీధర్, మల్లేశం, జ్ఞాన ప్రసూన, రోహిణి, హేమలత, స్వర్ణలత, రాధిక, కవిత, అలివేలు మంగ, పద్మ కుమారి, సుదర్శన్, శ్రీనివాస్, నర్మదా తదితరులు ఉన్నారు.

# కిడ్నీలో రాళ్లు ఉన్నాయా... సింపుల్..!

## -వాటికంతట అవే పోవాలంటే ఇలా చేయాలి

నిడమనూరు,అక్టోబర్22(ప్రజాజ్యోతి): కిడ్నీ స్టోన్స్ వయస్సు, లింగంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిలో సంభవిస్తాయి. దీనికి చాలా కారణాలున్నాయి. మన దేశంలో అధిక శాతం మందిని ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యాధుల్లో కిడ్నీలో రాళ్లు ఒకటి. ఇవి చాలా మందిలో కనిపిస్తాయి.అయితే కిడ్నీలో రాళ్లు ఏర్పడిన తర్వాత జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే మీరు వాటిని ఎలా కరిగించినా, అవి మళ్లీ మళ్లీ వస్తాయి. కాబట్టి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండండి. అయితే పవర్ ఫుల్ చిట్కా పాటిస్తే కిడ్నీలో రాళ్లు రాకుండా అరికట్టవచ్చు. -ఈ చిట్కా చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది.. వేసవి కాలం.. ఎక్కడ చూసినా పుచ్చకాయలే. ప్రజలు వేడి వాతావరణంలో చల్లని పుచ్చకాయలను తినడం ఆనందిస్తారు. అయితే పుచ్చకాయలు తిన్న తర్వాత కొందరు అందులోని గింజలను పారేస్తారు. కానీ అలా చేయకండి. ఎందుకంటే పుచ్చకాయ గింజలకు కిడ్నీలో రాళ్లను కరిగించే శక్తి ఉంది. అందుకోసం ఏం చేయాలో తెలుసుకుందాం... పుచ్చకాయ గింజలను సేకరించి పొడి చేసుకోవాలి. ఈ పొడిని నీటిలో కలిపి రోజుకు మూడుసార్లు కొద్దిరోజుల పాటు తాగితే మంచి ఫలితాలుంటాయని ఆయుర్వేదం చెబుతోంది. దీని వల్ల కిడ్నీలో రాళ్లు త్వరగా కరిగిపోతాయి. పైగా ఆ ఫలితాలుంటాయని ఆయుర్వేదం చెబుతోంది. దీని వల్ల కిడ్నీలో రాళ్లు త్వరగా కరిగిపోతాయి. పైగా ఆ రాళ్లు మళ్లీ వచ్చే అవకాశం లేదని ఆయుర్వేదం కూడా చెబుతోంది. అలాగే, పుచ్చకాయలోని తెల్లని పదార్థాన్ని శరీరంలోని ఫంగస్ ఉన్న



ప్రదేశానికి పూస్తే, అది క్రమంగా దాన్ని వదిలించుకోవచ్చు. పుచ్చకాయలోని విత్తనాలను మరియు తెల్లని పదార్థాన్ని పైన పేర్కొన్న విధంగా సమస్యల నుండి బయటపడవచ్చు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది ముడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోప్పష్ట దర్శనం

### మహా వైభవోపేతంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవం.

### శోభాయమానంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి) శ్రీ క్రోధి నామ సంవత్సరం,దక్షిణాయణం,శరత్ ఋతువు, ఆశ్వీయుజ



మాసం,కృష్ణ పక్షము,షష్టి,మంగళవారము, కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోప్పష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.

5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.

ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మృగశిర నక్షత్రం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి నవ కలశ పంచామృతాభిషేక సేవను విశేషంగా నిర్వహించారు. 10:30 నుండి 12:00 వరకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధభరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు









భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.ప్రతిరోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.

## గ్రామపంచాయతీ స్థలం ప్రహరీ గోడ ధ్వంసం చేసి గేటు, పైపులు చోరీ

రాజాపేట, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ) రాజాపేట గ్రామపంచాయతీకి చెందిన స్థలం ప్రహరీ గోడను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి గేటు పైపులను చోరీ చేసినట్లు సంబంధిత వెంచర్ యజమానులు మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రాజాపేట రెవెన్యూ పరిధిలో ఓ వెంచర్ యాజమాన్యం నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10% స్థలాన్ని సుమారు 600 గజాలు అప్పగించారు. అట్టి స్థలం నిర్మించిన ప్రహరీ గోడ ధ్వంసమై గేటు, ఇనుప పైపులు చోరీకి గురైనట్లు గమనించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



## పోచంపల్లికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

- మినీ ట్యాంక్ బండ్ ఏమైంది?
- పట్టణ కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)

ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రఖ్యాతిగాంచిన భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పట్టణానికి ప్రత్యేకమైన బడ్జెట్ను కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం రోజున పోచంపల్లి రెండవ పట్టణ మహాసభ కామ్రేడ్ గూడూరు రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలోనే అత్యంత పేరు ప్రఖ్యాతిగాంచిన పర్యాటక కేంద్రంగా పోచంపల్లి గుర్తింపు వచ్చిందని కానీ అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందని ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి అభివృద్ధి చేయాలని అన్నారు. పోచంపల్లి కేంద్రంలో గల చెరువును మినీ ట్యాంక్ బండిగా చేస్తామని అనేక హామీలు ఇచ్చి ఏమాత్రం కూడా అభివృద్ధి చేయకుండా వదిలేశారని అన్నారు. తక్షణమే పోచంపల్లి చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చాలని అన్నారు. అత్యవసర సమయంలో వైద్యం చేయడం కోసం సరైన సదుపాయాలు లేక హైదరాబాద్ కు వెళ్ళవలసి వస్తుంది అని పట్టణ కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి ఎప్పుడు వైద్య సేవలు అందే విధంగా చూడాలని కోరారు. సిపిఎం పార్టీ రెండవ పట్టణ మహాసభల సందర్భంగా నూతన కార్యదర్శి గా దుబ్బాక జగన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి పట్టణ కమిటీ సభ్యులు కూడా బాల నరసింహ బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి గుణముని కృష్ణ వేదికములమ్మ అనిల్ రెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు మంచాల మధు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

నాంపల్లి,అక్టోబర్,22(ప్రజాజ్యోతి): మండలంలోని ఉమ్మడి గ్రామపంచాయతీ బంద తిమ్మాపురం గ్రామానికి చెందిన



తోణుకునూరి అలివేలు భర్త విశ్వనాథ్ కి మంజూరైన రూ.57 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ సర్పంచ్ బాషిపాక రామన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మాద లచ్చయ్య, మండల యువ నాయకులు బుడియపాక గోవర్ధన్, సీనియర్ నాయకులు కలకొండ వెంకటయ్య, కొత్తగొల్ల శ్రీరాములు, పల్లపు శోభన్ బాబు, తోనుకోనురి నరేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

నార్కట్ పల్లి అక్టోబర్ 22( ప్రజా జ్యోతి)





సన్ షైన్ అవెన్యూ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఎన్నికయ్యారు. మాధవ ఎడవల్లి పరిధిలోని సన్ షైన్ కాలనీ నూతన కమిటీ అధ్యక్షులుగా ప్రముఖ వ్యాపారవేత్త కొప్పు రాము గౌడ్, ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి అంజయ్య, ఉపాధ్యక్షులుగా గుండ్రెడ్డి లింగారెడ్డి, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, కోశాధికారి శివకుమార్, జాయింట్ కోశాధికారి శ్రీనివాస్ చౌదరి, సభ్యులు ఎన్ మన్మథ రెడ్డి, అమరవాది రాజు, పి వెంకన్న, ఏ నర్సిరెడ్డి ఎన్నికైనట్లు అధ్యక్షులు రాము తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగారావు, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, పవన్ కుమార్, శ్రీనివాసరావు, ముత్యాలరావు. ఆది వెంకట్ రెడ్డి, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలపై మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకించండి

–సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగారపు పాండు

హుజూర్ నగర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)

ఒకే దేశం ఒకే ఎన్నిక అనే మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగారపు పాండు డిమాండ్ చేశారు. మంగళవారం హుజూర్ నగర్ అమరవీరుల స్మారక భవనంలో నూకల లక్ష్మీనరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాండు మాట్లడుతూ జమిలి ఎన్నికల వలన డబ్బు చాలా ఆదా అవుతుందని, పదేపదే ఎన్నికల వలన అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని పసలేని వాదనను బిజెపి చేస్తుందన్నారు. జమిలి ఎన్నికల నమూనాను అమలు జరిపితే రాజ్యాంగం యొక్క రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం, సమైక్య విధానాలు దెబ్బతింటాయన్నారు. రాజ్యాంగం యొక్క మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవ నంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితి ఉదయించేందుకు దారితీస్తుందన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం పడిపోయి శాసనసభ రద్దు చేయాల్సి వస్తే మిగతా కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నిక నిర్వహించబడుతుందని, రాజ్యాంగంలో, ప్రజలు ఐదేళ్ల కాలానికి తమ ప్రతినిధుల్నిప్రజలను ఎన్నుకునే హక్కు పొందపరిచిందనిఅన్నారు. జమిలి ఎన్నికల ప్రతిపాదనలపై కోవింద్ సిఫారసుల వలన ఈ హక్కు ఉల్లంఘన కు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2029 నుంచి ఒకే దేశం– ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికివిరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదు అని చెప్తు



వస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె. వెంకటరెడ్డి దుగ్గి.బ్రహ్మం హుజూర్నగర్ మేళ్లచెరువు మండల కార్యదర్శిలు పోసనబోయిన .హుస్సేన్ వట్టెపు .సైదులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శీను మండల కమిటీ సభ్యులు షేక్. ఖాసిం చందాల. బిక్షం మాడూరి. నరసింహ చారి పిన్నపరెడ్డి .వెంకటరెడ్డి సిద్దిల. వెంకటయ్య వెల్లం శెట్టి. వీరస్వామి నెట్టి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న 4 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్ లు విడుదల చేయాలి

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నేత లింగయ్య యాదవ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):

గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో 4 వేల కోట్ల ఉన్న ఫీజ్



రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి కొత్త బస్టాండు బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీతో మహాధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భగా లింగయ్య యాదవ్ మాట్లాడుతు ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల పై చదువులకు వెళ్లాలంటే విద్యార్థుల స్కాలర్షిప్లు రాక యజమాన్యాలు విద్యార్థుల ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సొంత భవనాలు లేక సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు అల్లాడుతున్నారు తక్షణమే ప్రభుత్వాలు సొంత భవనాలు కట్టించి



అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నెలనెలా పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అదే విధంగా విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర సచివాలయనీ ముట్టడిస్తం అని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమం లో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేశ్ చారి జిల్లా కన్వీనర్ బయ్య రాజేష్,జిల్లా కార్యదర్శి పరాల సాయి కుమార్,పెంపహాడ్ మండల అధ్యక్షుడు దుబాయ్ మల్లేష్ యాదవ్, లింగంపల్లి మధుకర్, అధిల్ భాయ్,విద్యార్థులు ఏర్పుల గౌతమి, అనూష, జటంగి బావిత,ప్రణవి,శైలజ, మహేశ్వరి,శాన్వి,శారద, సౌజన్య,సోనీ, గణేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

నాంపల్లి,అక్టోబర్,22(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం నాంపల్లి మండలంలోని మేళ్లవాయి గ్రామంలో కొమ్ము లక్ష్మయ్య అధ్యక్షతన పసునూరు మేళ్లవాయి గ్రామ శాఖ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, వాటి కోసం ప్రజలతో పెద్ద ఎత్తున ప్రభుత్వం మెడలు వంచైనా వాగ్దానాల అమలుకు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఇటీవల రైతు బంధు ఇవ్వలేమని చేతులెత్తేయడం తగదని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 5000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల ఎడల కనీస అవగాహన లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏ ఒక్కటి అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ధరలు నిరుద్యోగం ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టడంలో విఫలం చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి



చంద్రమౌళి, గ్రామ శాఖ కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, పస్నూరూ శాఖ కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం ,కే.ముఖేష్, కుందేళ్ళ పర్వతాలు, అందుగుల రాములు గడ్డం ఎల్లేష్, పగిళ్ల యాదయ్య, రామలింగం సైదమ్మ, వెంకటమ్మ, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా సముద్రాల శ్రీనివాస్

ఆలేరు, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య యువజన నాయకుడు సముద్రాల (ఐడియా) శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తన నియమకానికి సహకరించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మాల గారి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజగం సంతోష్ కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆర్యవైశ్య మహా సభ జిల్లా ప్రధాన కార్యదర్శి రెండవ సారి ఎన్నికైన బెజుగం సంతోష్ కుమార్

రాజాపేట, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)

ఆర్యవైశ్య మహా సభ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రెండవ సారి బెజుగం సంతోష్ కుమార్. ఎన్నికైనట్లు . జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికీ, ఐక్యత కు , ఆర్ధిక, సామాజిక, రాజకీయ వైభవమును పెంపొందించుటకు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ నియమ నిబంధనలను ఆదేశాలను పాటిస్తూ , అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నా ఎన్నికకు సహకరించిన ఆర్యవైశ్య సోదరుల కృతజ్ఞతలు తెలిపారు.



## టిపిటియు మండల అధ్యక్షునిగా బత్తుల ఉపేందర్.

నూతనకల్ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ నూతన్ కల్ మండల అధ్యక్షునిగా బత్తుల ఉపేందర్,ప్రధాన కార్యదర్శిగా సోమగాని రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండలంలోని చిల్పకుంట్ల ప్రాథమిక పాఠశాలలో జరిగిన యూనియన్ సర్వసభ్య





సమావేశానికి. సంఘ జిల్లా కార్యదర్శి బచ్చుపల్లి శంకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని,అటువంటి సమస్యలను టిపిటియు సంఘం భాధ్యత తీసుకొని తన వంతుగా పరిష్కారం చూపినట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం ముందున్న అతి పెద్ద సమస్య ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన నాలుగు డిఏ లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కమిటి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. చిల్పకుంట్ల ప్రాథమిక పాఠశాలలో ప్రదానోపాధ్యాలుగా పనిచేస్తున్న బత్తుల ఉపేందర్ మండల అధ్యక్షులుగా,దిర్శనపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సోమగాని రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ ఎన్నికల అధికారి నిమ్మల శ్రీనివాస్ తెలిపారు.

## స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ఘనంగా ఎస్సార్ శంకరన్ జయంతి వేడుకలు

కోదాడ టౌన్ అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి)

కోదాడ,అక్టోబర్ 22:గురుకుల పాఠశాలల సిద్ధాంత కర్త,భారత పౌర సేవకుడు సామాజిక కార్యకర్త ఎస్ ఆర్ శంకరన్ జయంతి నాడే స్వేరోస్ నెట్వర్క్ స్థాపించడం జరిగింది శంకరం ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకుపోవాలని స్వేరోస్ ఇంటర్నేషనల్ చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య అన్నారు. కోదాడ స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ఎస్సార్ శంకరం జయంతి వేడుకలు స్థానిక శిల్పి ఫ్యామిలీ రెస్టారెంట్ లో ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్కు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బల్గూరి దుర్గయ్య, జిఎస్టి ఉద్యోగి సీనియర్స్వేరోస్ నీలగిరి రవీంద్రబాబు లు పాల్గొని ఎస్ఆర్ శంకరన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్ ఆర్ శంకరన్ ఒక బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో పోరాటం చేసిన గొప్ప మహనీయుడని అన్నారు. స్వేరోస్ నెట్వర్కు ఆధ్వర్యంలో ఎస్ ఆర్ శంకరన్ జయంతి వేడుకలను చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ అయిన ఎస్ఆర్ శంకరన్ ఆయన మరణం అనంతరం ఆయన బ్యాంక్ బ్యాలెన్స్ జీరోగా ఉండటం ఆయన అణగారిన వర్గాల కోసం చేసిన సేవలే దీనికి నిదర్శనమని అన్నారు. శంకరన్ బడుగు బలహీన వర్గాలకు చేసిన కార్యక్రమాలను చూసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయన జన్మదిన పురస్కరించుకొని అక్షరం,ఆర్థికం,ఆయుధం అనే నినాదంతో స్వేరోస్ నెట్వర్క్ ను స్థాపించి ఎంతో మందిని ఉన్నత పౌరులుగా స్వేరోస్ నెట్వర్క్ ద్వారా తీర్చిదిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీను,శిల్పి సుధాకర్,చడపంగు నాగార్జున,పాముల రాకేష్,చింత్రియాల అన్వేష్,చిరంజీవి,జ్యోతిరాణి,విజయ్,ఏసోబు,సంపత్,మనీ తదితరులు పాల్గొన్నారు.





## రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### సన్నాలకు 500 రూపాయల బోనస్ ని ఇస్తున్న ఏకైక ప్రభుత్వం-కాంగ్రెస్ ప్రభుత్వం

### మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవు

### దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్

కొండ మల్లేపల్లి, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమ ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. కొండ మల్లేపల్లి మండలంలోని చిన్న అడిశర్లపల్లి వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వరి ధాన్యం కొనుకోలు కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. వరి క్వింటాకు 2320 రూపాయల కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మర్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్లు దూదిపాల వేణుధర్ రెడ్డి, తేరా మణిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొడియా నాయక్, మాజీ ఎంపీపీ లు శ్రీనివాస్ యాదవ్, తేరా సత్య నారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, పెద్దిశెట్టి సుధాకర్, అందుగుల ముత్యాలు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నీలం శ్రీనివాస్ యాదవ్, గంధం సురేష్, కోట్ల జగదీష్, యువజన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కసిరెడ్డి శ్రీనివాస్ ముచ్చర్ల కొండల్ యాదవ్, సత్యం యాదవ్, మాజీ ఎంపీటీసీ నారాయణ నాయక్, చంద్ర రెడ్డి, లాలు నాయక్, మాజీ సర్పంచ్ అంజయ్య, రుక్మ రెడ్డి, శంకర్ నాయక్, రవి నాయక్, కొర్ర బాలకృష్ణ. పిఏసిఎస్ డైరెక్టర్లు, వెంకటయ్య, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న, డిఎస్ఓ వేంకటేశ్వర్లు, డిసిఓ యం. పత్య నాయక్, ఏఓ జానకిరాం, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ కిరణ్, సిఈఓ తిరుపతి రెడ్డి, ఏఈఓ సురేష్, మాజీ సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.





## టెక్నాలజీని అందిపుచ్చుకొని ముందుకు సాగాలి

### నూతన సాంకేతికత పై దృష్టి సారించాలి

### ఎల్ఐసి చీఫ్ బ్రాంచ్ మేనేజర్ భాను కుమార్

కోదాడ టౌన్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)

కాలానుగుణంగా వస్తున్న మార్పులను గమనిస్తూ టెక్నాలజీని అందుకుని ముందుకు సాగాలని కోదాడ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ భాను కుమార్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో లియాఫీ కార్యాలయంలో అధ్యక్షుడు కంజుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భీమా రంగంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన మార్పులపై ఏజెంట్లకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన ఎడ్యుకేషనల్ సెమినార్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మోటివేటర్ అలీషాల యాదగిరి తో కలిసి వారు మాట్లాడారు. సీకేవైసీ, ఆనంద యాప్ వంటి నూతన టెక్నాలజీ పై ప్రొజెక్టర్ ద్వారా ఏజెంట్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు భీమా రంగంలో కొత్త సామర్థ్యాలు, నూతన సాంకేతికతపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్రప్రసాద్, ఏబీఎమ్ రాము, సంఘం అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి, సెక్రటరీ మల్లేష్, కోశాధికారి సొందుమియా, డివిజన్ కోశాధికారి రమణారెడ్డి, జోనల్ జాయింట్ సెక్రెటరీ సూర్యనారాయణ, జోనల్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.





ప్రజాజ్యోతి

బుధవారం, 23 అక్టోబర్ 2024

## సిపిఎం మున్సిపల్ పట్టణ కార్యదర్శిగా ఎంఏ ఇక్బాల్ ఏకగ్రీవ ఎన్నిక

ఆలేరు, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి): సిపిఎం ఆలేరు మున్సిపల్ పట్టణ కార్యదర్శిగా ఎం ఏ ఇక్బాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు తెలిపారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని వైఎస్ అని గార్డెన్లో జరిగిన పార్టీ మున్సిపల్ పట్టణ రెండవ మహాసభలో పార్టీ పట్టణ కార్యదర్శిగా ఎంఏ ఇక్బాల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కమిటీలో



తొమ్మిది మంది సభ్యులు మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, బొప్పిడి యాదగిరి, తాళ్లపల్లి గణేష్, చెన్న రాజేష్, కాసుల నరేష్, బోనగిరి గణేష్, శాంత, గౌరవ సభ్యులుగా ఘనగాని మల్లేశం, మొరిగాడి చంద్రశేఖర్లు ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలంలో పట్టణంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కొన్ని తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వంద పడకల ఏర్పాటు, ఐసీయూ సేవలు అందుబాటులోకి తేవాలని, ఆలేను రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని, హైదరాబాదు, వరంగల్ కు ఉపాధి కోసం తరలి వెళ్లే నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, పెద్దవాగుపై ఉన్న బ్రిడ్జిని వెడల్పు చేయాలని, మున్సిపాలిటీ డంపింగ్ కేంద్రం ఏర్పాటు, రంగనాయక గుడి ప్రాంతం ముంపునుండి కాపాడడం కోసం వరద కాలువ నిర్మించాలని, అటమయ్య భక్తి నుండి బైపాస్ వరకు సిసి రోడ్డు నిర్మాణం, వీధిలైట్లు, మురికి కాల్వ నిర్మాణం, క్రాంతి నగర్, సిల్క్ నగర్, బీసీ కాలనీలలో సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం చేపట్టాలని, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు, ప్రజల కోసం సూపర్ ఫాస్ట్ ట్రైన్లను ఆలేరులో హాల్టింగ్ ఇవ్వాలని, ఆలేరు రైల్వే ట్రాక్ అవుతల కాలనీలో విద్యార్థులు, ఇతరుల కోసం మెయిన్ రోడ్డుపై స్కైవే నిర్మాణం చేపట్టాలని, బహదూర్ పేట, ఆలేరు మధ్య ఉన్న వాలు పై ఐ లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, పెరిగిన జనాభా, చిన్నపిల్లల సంక్షేమం కోసం తనంలో కొత్తగా అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేయాలి అనే అంశాలపై పలు తీర్మానాలు మహాసభలో ఆమోదించినట్లు తెలిపారు.

## చెవిటి వెంకన్న కు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి

నాగారం అక్టోబర్ 22 ప్రజా జ్యోతి.

సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కు రాష్ట్ర షిప్ అండ్



గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని జాతియ యాదవ హక్కుల పోరాట సమితి నాగారం మండల అధ్యక్షులు బట్టు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆయన గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో అంకిత భావంతో పని చేసి పార్టీ కి ఎనలేని సేవలను అందించినారు అని కొనియాడారు. పార్టీలో సుదీర్ఘంగా కొనసాగుతున్న ఆయనకి కార్పొరేషన్ పదవిని ఇవ్వకపోవడం అనేది యాదవులందరికీ తీవ్ర అన్యాయం చేసినట్లే అని అన్నారు.

## లైన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్

నడిగూడెం ,అక్టోబర్ 22, ప్రజా జ్యోతి:

లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట



లైన్స్ క్లబ్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ కోరారు. మంగళవారం నడిగూడెం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్న వారికి క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు .ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఉప్పల రాజేంద్రప్రసాద్, ఏవో పటేల్ నరసింహారెడ్డి ,జి వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి ,రవీందర్ రెడ్డి టెక్నీషియన్ పవన్ కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీనివాసరావు అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 250 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు.

# చింతలపాలెం లో విజృంభిస్తున్న అతిసార

### భయాందోళనలో గ్రామస్తులు

### ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి

### కదిలిన జిల్లా వైద్య అధికారులు

### తాత్కాలికంగా బెడ్లు ఏర్పాటు

చింతలపాలెం అక్టోబర్ 22 : చింతలపాలెం లో గత 20 రోజులుగా అతిసార విజృంభిస్తుంది. గ్రామంలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య అధికారులు



అందుబాటులో ఉంటున్న కూడా అతిసార విజృంభిస్తుండడంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అతిసార వ్యాధి ఒక వీధి నుండి మరో వీధికి శరవేగంగా వ్యాప్తి చెందుతుంది. సోమవారం ఇద్దరికీ పరిస్థితి విషమించింది, మంగళవారం మరొకరికి పరిస్థితి విషమించడంతో 108 వాహనంలో హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఎంతకు డయేరియా కేసులు తగ్గుముఖం పట్టకపోవడం. వైద్యాధికారులు అవగాహన కల్పిస్తున్న అతిసార వ్యాధి విజృంభిస్తుండడంతో సమస్య ఎక్కడ ఉత్పన్నం అవుతుందో అధికారులకు అంతుపట్టడం లేదు. కాగా గ్రామంలో అతిసార వ్యాప్తి పై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిరెడ్డి ఇంద్రారెడ్డి సిపిఐ నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి తో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో జిల్లా వైద్యా అధికార యంత్రాంగం కదిలింది. చింతలపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీసర్ షేక్ నాజియా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రతతోనే అతిసార ను నియంత్రించవచ్చని, గ్రామంలోని ఎమ్ఆర్ సి భవనంలో బెడ్లు ఏర్పాటు చేశామని. ఇద్దరు డాక్టర్లతో పాటు వైద్య సిబ్బంది షిఫ్టులు వారీగా 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామంలో వాటర్ శాంపిల్స్ ని పరీక్షలకు పంపామని వాటి ఫలితాలు వచ్చాక ఎక్కడ వాటర్ కలుషితం అవుతుందో తెలుసుకుంటామని. అదేవిధంగా గ్రామస్తులు కూడా వ్యక్తిగత శుభ్రత



పాటించాలని కోరారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె వెంట డిప్యూటీ డిఎంహెచ్వో నిరంజన్, డిస్టిక్ స్టాటిస్టికల్ ఆఫీసర్ కొంపెల్లి మచ్చయ్య, ఎపిడెమియాలజిస్ట్ సతీష్, మెడికల్ ఆఫీసర్ సీతా మహాలక్ష్మి, ఎమ్ ఎల్ హెచ్ పి సచిన్, సిహెచ్ఓ వినోద్, హెల్త్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాముకుంట పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

రాజాపేట, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)


విద్యార్థి దశ కీలకమైందని, ప్రతి ఒక్కరూ విద్య పై దృష్టి సారించాలని అందుకు ప్రతి ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని యాదాద్రి భువనగిరి



జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండాగే అన్నారు.

మంగళవారం రోజున రాజపేట మండలం పాముకుంట గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , కాషాగూడెం లోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ పాఠశాలలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు.పాఠశాల లోని మౌళిక వసతుల ఏర్పాట్లు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాల పరిధిలో నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతను ఏర్పాటు చేయాలన్నారు. పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చి మొక్కలను తీసి వేయాలన్నారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోని ఆరవ, నాలువ తరగతి చదు వుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసాన సామర్థ్యాలను పరీక్షించారు. హిందీ పాఠ్య పుస్తకం లో ని పేరా ని పిల్లలతో చదివించారు. పాఠశాలలో చదువుకునే పిల్లల అందరికి స్కూల్ యూనిఫామ్ అందిచడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు.

మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల సంఖ్య



వివరాలను ఎంఈఓ చందా రమేష్ ద్వారా అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాలల నిర్వహణ పట్ల, ఎంఈఓ చందా రమేష్ పర్యవేక్షణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం కాషాగూడెం లోని అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి పిల్లల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి,బియ్యం, పాల పాకెట్స్, కోడిగుడ్ల నిల్వ లను , పరిశీలించారు. అంగన్ వాడి కేంద్రానికి ప్రతి పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్వాడీ టీచర్ చూడాలన్నారు.పూర్వ ప్రాథమిక విద్య వర్క్ బుక్ ను పరిశీలించి, చిన్నారుతో ముచ్చటించారు.బాల్య దశ లోనే చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా విద్య ను అందించాలన్నారు.పౌష్టిక ఆహారం లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు.కేంద్రంలోని పిల్లలకు ఆట, పాటలు నేర్పించాలన్నారు. మంచి విద్యా బుద్ధులు నేర్పించాలని అంగన్వాడీ టీచర్ కు సూచనలు చేశారు. అంగన్ వాడి కేంద్రం లోని బాలింతలకు , గర్భిణీలకు , పౌష్టిక ఆహారం అందిస్తున్నారా కలెక్టర్ అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని నాగవేణి , మండల విద్యాధికారి చందా రమేష్, అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమ్మ కుటుంబానికి మంత్రాల సుమన్ బియ్యం సాయం

రాజపేట, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)

రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన చింతిగారి చంద్రమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయంగా మంత్రాల సుమన్ మంగళవారం 50 కిలోల బియ్యం అందజేశారు. చంద్రమ్మ కుటుంబాన్ని ఓదార్చి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు మూల హరినాథ్, గడ్డమిది మహేష్, చిగుర్ల గణేష్, గౌర వినయ్, చింతిగారి నర్సింహులు, పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండాలి

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

కోదాడ టౌన్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని మంగళవారం పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో సంఘ



పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా ఆలేటి గోపి, ఉపాధ్యక్షులుగా పిన్నెల్లి మురళి, వినకొల్లు శ్రీను, ప్రధాన కార్యదర్శిగా సన్నాయిల వీరబాబు గౌరవ అధ్యక్షులుగా గుడిమల్ల శ్రీహరి లను ఎన్నుకున్నారు.రెండు సంవత్సరాల పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కొనసాగుతుందని నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తూ అందరూ ఐక్యంగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సురభి నరసయ్య, ఆలేటి సత్యనారాయణ, తాడేపల్లి గోవిందరావు, పాలూరి సత్యనారాయణ, ఆలేటి చిన్న సత్యనారాయణ ఆలేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పథకంలో డ్రాప్ అవుట్ ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి) 2024-25 విద్యాసంవత్సరమునకు గిరిజన విద్యార్థుల బెస్ట్ అవైలబుల్ పథకములో డ్రాప్ అవుట్ ఖాళీలు (17) సీటు ఏర్పడడం జరిగిందని అందుకు గాను జిల్లా యందు గల గిరిజన (యస్.టి) ఉపకులాల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు. మొత్తం సీట్లలో 33 శాతం బాలికలకు కేటాయిస్తూ తరగతి వారీగా ఖాళీ సీట్లు 4వ(2), 6వ(8), 7వ(2), మరియు 9వ (5) మొత్తము (17) కలవు.కావున జిల్లా యందు గల గిరిజన తెగలకు చెందిన వివిద ఉపకులముల యందు గల విద్యార్థినీ / విద్యార్థులు ఈ నెల 26 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అందుకు సంబందిత ధృవపత్రములు 1. కుల ధృవీకరణ పత్రము 2 ఆధాయ ధృవీకరణ పత్రములు మీ సేవ ద్వారా జారీచేయబడినవి 3.ఆధార్ కార్డు జీరాక్స్ 4. ప్రస్తుతము చదువుచున్న పాఠశాల పేండి తీసుకున్న బోనోఫైడ్ ధృవీకరణ పత్రము, పాస్పోర్టులు సైజు (2) ఫోటోలు మరియు తల్లి దండ్రుల సంవత్సర ఆదాయము గ్రామీణ ప్రాంతములవారికి రూ 1.50 లక్షలు, పట్టణ ప్రాంతముల వారికి రూ.2.00 లక్షలకు మించరాదు.ఇతర సమాచార నిమిత్తము జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము సంక్షేమ భవన్ కలెక్టరేట్ కాంప్లెక్స్ నల్లగొండ యందు నేరుగా గాని ఫోన్ నెం. 08682-295715, 9515181080 ద్వారా సంప్రదించవలసినదిగా తెలిపారు.

# పోగొట్టుకున్న ఫోన్ ను అప్పగించిన ఎస్ఐ సిహెచ్. నరేష్

గరిడేపల్లి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి): పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో కనిపెట్టి భాధితునికి అందజేసిన ఎస్ఐ సిహెచ్ నరేష్.మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన కొమ్ము వీరబాబు తండ్రి ఎర్రయ్య నెల రోజుల క్రితం పోగొట్టుకున్న ఫోన్ ను భాదితునికి అందజేయటం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటె కనుక పోలీసు స్టేషన్ సంప్రదిస్తే పోయిన ఫోన్ సిఈఐఆర్



యాప్ ద్వారా కనిపెట్టవచ్చున్నారు.అలాగే తమ వస్తువుల పట్ల ఎవరు అజాగ్రత్తగా ఉండకూడదని ఆయన సూచించారు.తమ ఫోన్లను తిరిగి అప్పజెప్పినందుకు ఎస్సై నరేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన కానిస్టేబుల్ ప్రవీణ్ ని ఎస్ఐ అభినందించారు.

# డాక్టర్ అభయకు న్యాయం చేయాలని ఐఎఫ్టియు సంఘీభావం

## ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన చేపట్టిన డాక్టర్లు, ఐఎఫ్టియు నాయకులు

ఆలేరు, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి): అత్యాచారానికి గురైన డాక్టర్ అభయకు సంఘీభావం ప్రకటిస్తూ పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు అక్టోబర్ 22 నుండి పెన్ డౌన్ పోరాటానికి ఐఎఫ్టియు జాతీయ కమిటీ సంపూర్ణ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం దేశవ్యాప్తంగా ఐఎఫ్టియు అఖిల భారత కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట డాక్టర్లు, ఐఎఫ్టియు నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్ లు మాట్లాడుతూ డాక్టర్ అభయకు న్యాయం ఆలస్యం అవ్వడం అంటే అన్యాయం చేసినట్టేనని అన్నారు. 2024 ఆగస్టు 9న కలకత్తా లో ఆర్ జి కార్ హాస్పిటల్ కు చెందిన మహిళ డాక్టర్ పై లైంగిక హింస, పని స్థలంలో హత్య జరిగిన పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పట్టించుకోలేదని, డాక్టర్ అభయకు న్యాయం చేయాలని డాక్టర్ లు పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారం సంఘటనపై దర్యాప్తు చేయాలని సిబిఐ కి కేసు అప్పగించి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పురోగతి లేదని, ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం, బాలయ్య కొరకు ఇది నిదర్శనం స్పష్టం చేశారు. సిబిఐ సీల్డ్ కవర్లను సుప్రీంకోర్టుకు అందజేసి దర్యాప్తును తమకు అప్పగించిన కొద్ది రోజుల్లోనే నేరం జరిగిన ప్రదేశంలో సాక్షాలు ధ్వంసం అయ్యాయని ఘాటుగా చెబుతున్నారని, జూనియర్ డాక్టర్లు తమ వద్దనున్న అన్ని ఆధారాలను సిబిఐ కి అప్పగిస్తే ఆధారాలను ధ్వంసం చేయడానికేనా అని మండిపడ్డారు. దేశంలో ఎక్కడ చూసినా సాధారణ మహిళలు నుండి మొదలుకొని ఉన్నతస్థాయి ఉద్యోగాలు చేస్తున్న డాక్టర్స్ పై పనిచేసే స్థలంలో అనేకమంది మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు, అత్యమి జరగడం ఈ పాలకుల పాలనకు పరాకాష్ట అని అన్నారు. 2019 నిర్భయ లాంటి ఎన్ని చట్టాలు వచ్చినా ఎలాంటి ప్రయోజనం లేకపోగా మహిళలపై మిత్రులు స్వామి వ్యవస్థలో అన్యాయానికి, అనేక దాడులకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం





చేశారు. ఇప్పటికైనా అభయ పై జరిగిన గ్యాంగ్ రేప్ మర్డర్ కు పాల్పడిన నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలని, ఆర్ జి కార్ హాస్పిటల్ లో ఉన్నత స్థాయిలో పలుకుబడి కలిగిన వ్యక్తుల కనుపందాలు సాగుతున్న అవినీతిని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రజని, డాక్టర్ ప్రసాద్ రావు, శ్వేత, డాక్టర్ రాహుల్, నర్సింగ్ స్టాప్ మంజుల, సుజాత, స్వప్న, కవిత, హరినాయక్, నర్సింగరావు, స్వరూప, బాలమణి, రవి, రాజు, సమీర్, మంద జయమ్మ, గణేష్ రెడ్డి, రామలింగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, ఆర్ ఉదయ్, మామిడాల ప్రవీణ్, ఇరుగ దిండ్ల వెంకటేష్, పంజాల మురళి తదితరులున్నారు.

# పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

## ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి.. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.

## బీసీ విద్యార్థి సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

నడిగూడెం, అక్టోబర్ 22 ,ప్రజా జ్యోతి: పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నడిగూడెం తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రూ. 4,500 కోట్ల ఫీజు బకాయలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఫీజు బకాయిలు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, పై చదువుల కొరకు కాలేజీ యాజమాన్యాల దగ్గరికి సర్టిఫికెట్ కోసం వెళ్తే, ఫీజు రియంబర్స్ మెంట్ రాలేదు.పీజు డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకపోవాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి, నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచి హాస్టల్ లకు పక్క భవనాలు నిర్మించాలని రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్



సరితకు విద్యార్థులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వంశీ శ్రీధర్ శ్రీపతి యశ్వంత్ లింగా నాయక్ బన్నీ గణేష్ గోపి నాగరాజు వరుణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరావు

నడిగూడెం ,అక్టోబర్ 22, ప్రజా జ్యోతి: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరవు అన్నారు.మంగళవారం మండలంలోని రత్నవరం గ్రామంలో జరిగిన పార్టీ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమయ్యారని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్లకు కేంద్ర ప్రభుత్వం మేలు



చేస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పింఛను, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా కన్నెబోయిన సైదులుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మహాసభలో మండల కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు ఏనుగులు వీరాంజనేయులు, ముత్యాలు శాఖ కార్యదర్శి కన్నెబోయిన సైదులు, ఉప్పలయ్య, శంకర్, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి తరలి రండి

రామన్నపేట అక్టోబర్ 22 ప్రజా జ్యోతి

రామన్నపేట మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ కు అనుకొని ఆదాని ఏర్పాటు చేయతలపెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం కోసం ఈనెల 23న బుధవారం ఉదయం 9 గంటలకు రామన్నపేట మండల కేంద్రంలోని సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతిపాదిత ప్రాంతం వద్ద నిర్వహించే అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు, పాల్గొని సిమెంటు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అభిప్రాయాన్ని



చేయాలని కోరుచున్నాను. కాలుష్యపు వెదజల్లే ఈ పరిశ్రమ వల్ల పర్యావరణంతో పాటు ప్రాణికోటికి ప్రమాదం పొంచి పొంచి ఉంది. ఆరంభంలోనే అడ్డుకుంటే పరిశ్రమ ఏర్పాటు నిలిచిపోతుంది లేని పక్షంలో ఒక్కసారి పరిశ్రమ ఏర్పాటు అయితే దానిని మనం ఏమి చేయలేమని, ప్రజలందరూ గ్రహించాలని రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి కోరారు.హా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, ఎస్టీ సెల్, కిసాన్ సెల్ నాయకులు అధిక సంఖ్యలో అందరూ పాల్గొనాలని కోరుచున్నాను .

## కర్ల శ్రీనివాస్ కు జాతీయ పురస్కారం

మఠంపల్లి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహితి కళా జాతరలో మఠంపల్లి



మండల కేంద్రానికి చెందిన కవి గాయకుడు శ్రీనివాస్ కు జాతీయ పురస్కారం లభించింది ఐఎస్ఓ గుర్తింపు కలిగిన సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ మరియు అంతర్జాతీయ కన్వీనర్,హుండీ రమావతి దేవి గారు జాతీయ కన్వీనర్ హిస్టరీ భూషణం మేడం ఈ పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళా వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు. 24 గంటలపాటు నాన్ స్టాప్ వరల్డ్ రికార్డ్ సాధించిన ప్రపంచ తెలుగు కవి సమ్మేళనం సహిదీ సదస్సు పుస్తక ఆవిష్కరణలు రంగస్థలం కళా ప్రదర్శన జానపద పాటలు నాటిక నాటకం నాట్యం వివిధ రంగాల సంప్రదాయ ప్రదర్శనలు కళాజాతరలో ప్రదర్శించారు. శశికళ వేదిక జాతీయ పురస్కారం రావడం కవి గాయకుడు కర్ల శ్రీనివాస్ ను గ్రామస్తులు బంధుమిత్రులు అభినందించారు.

## రక్తదానం చేయడం ఆరోగ్యానికి ఎంతో మేలు

**ట్రెజరీ ఉద్యోగుల సంఘం నాయకులు చెట్టుపల్లి మహేశ్వర్ రాజు**

నల్గొండ అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి) రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ట్రెజరీ ఉద్యోగుల సంఘం నాయకులు చెట్టుపల్లి మహేశ్వర్ రాజు అన్నారు. కేంద్రంలో రెడ్ క్రాస్ భవనం నందు తెలంగాణ ట్రెజరీస్



అండ్ అకౌంట్స్,గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుహా గంగుల పురుషోత్తం రెడ్డిహాజన్మదిన సందర్భంగా జిల్లా ట్రెజరీ ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి,రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టి టి ఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి,నందిపాటి యాదగిరి,ప్రవీణ్,శ్రవణ్ కుమార్, నెహల్,షరీఫ్,జాన్ విక్రమ్,సైదులు,అభినేష్, తదతరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న డి ఏ, పిఆర్సీ విడుదల చేయాలి

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల డిమాండ్

భువనగిరి,అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):

పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులు,డిఏలు పిఆర్సి విడుదల,చేయాలనీ ప్రభుత్వ ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టర్ రిలీజ్ చేసి ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు రేపాక ఉమ మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల డి,ఏ పిఆర్సీ లు వెంటనే చెల్లించాలని, నల్ల బ్యాడ్జిలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలపడం జరిగిందని అన్నారు. విధంగా ఈనెల 28వ తేదీన స్థానిక తహసీల్దార్ లకు వినతి పత్రాలు అందజేయడం అదే విధంగా నవంబర్ 5,వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించడం, అలాగే 23వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద తపస్ ఆధ్వర్యంలో ధర్నా గ్రహ దీక్ష చేపట్టడం జరుగుతుందని అన్నారు. తపస్ ఆధ్వర్యంలో చేపట్ట బోయే నిరసన దీక్షలకు ఉపాధ్యాయులు యూనియన్ లకు అతీతంగా పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలనీ కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావలిసిన అన్ని బెనిఫిట్స్ ఇచ్చే వరకు పోరాటం ఆపబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి, కొమిరెల్లి భాస్కర్ రెడ్డి అర్బన్ అధ్యక్షులు పలుగుల సంతోష్ ఉపాధ్యాయులు తదితరులు



పాల్గొన్నారు.

# రైతుల పాసుపుస్తకాల మంజూరులో ప్రభుత్వ నిర్లక్ష్యం విడనాడాలి

## రిజిస్ట్రేషన్ అయిన 15 రోజుల్లో రైతులకు పాసు పుస్తకాలు అందించాలి

మునగాల అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గతంలో అధికారంలో ఉన్న నాటి ప్రభుత్వం 2018 సంవత్సరం లో ధరణి వెబ్సైట్ ద్వారా వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ చేసే సరికొత్త చట్టాన్ని అమలులోకి తెచ్చి, నాటి నుండి 2023



వ సంవత్సరం వరకు నాటి ప్రభుత్వ హయాంలో రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్న పాసు పుస్తకాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్న నాటి నుండి 15 రోజుల వ్యవధిలో రైతుకు అందించడం జరిగింది, కానీ 2024లో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్న నాటి నుండి నెలలు గడుస్తున్న కొత్త పాసుపుస్తకాలు రైతులకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో రాష్ట్ర రైతాంగం పాసు పుస్తకాలు త్వరగా అందక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది, భూమి బదలాయింపు ఒకరి నుండి మరొకరు చేసుకునేందుకు రిజిస్ట్రేషన్ ప్రామాణికం కాగా అలాంటి రిజిస్ట్రేషన్ చట్ట ప్రకారం ధరణి ద్వారా చేసుకున్న తర్వాత కూడా భూమి బదలాయింపుకు చర్యలకు ఎంతో ప్రాధాన్యత కలిగిన పాసు పుస్తకం అందజేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు సరైన సమయంలో పాసుపుస్తకాలు అందకపోవటం సమస్యకు ప్రధాన కారణం, అట్టి పాసు పుస్తకాలని ప్రభుత్వం సరైన సమయానికి అందించకపోవడంతో బ్యాంకులలో మరియు ప్రైవేటు వ్యక్తుల దగ్గర పెట్టి ఆర్థికంగా అప్పులు తెచ్చుకోవడంలో రైతులకు క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో పెట్టుబడి సాయం కోసం రైతులు సమస్యలు పడవలసిన పరిస్థితి వస్తున్నది, ఈ పరిస్థితితో ఆరుగాలం కష్టపడి వ్యవసాయం సేద్యం చేసే రైతులు అప్పుల పాలవుతున్నారు , కావున తమరి ద్వారా జిల్లా కలెక్టర్ కి ఇట్టి విషయాన్ని తెలియపరచి తక్షణమే రిజిస్ట్రేషన్ అయిన నాటినుండి 15 రోజుల వ్యవధిలో రైతులకు పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గ ప్రతినిధిగా నియోజకవర్గ రైతుల పక్షాన మునగాల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేసినట్టుబీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు, గడ్డం లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# 3,60,000 రూ. విలువ గల రెండు క్వింటాల 20 కేజీల కాపర్ వైర్ స్వాధీనం

కోదాడ టౌన్ అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి)

కాపర్ వైర్ ను దొంగతనం చేస్తున్న ఐదుగురు నిందితులను మునగాల పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలం గ్రామ శివారులో నాగార్జునసాగర్ ఎడమ కాలువ పై గల ఆర్-9 లిఫ్ట్ కలకోవా రైతు రక్షణ కమిటీ ఎత్తిపోతల పథకం లిఫ్టుకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ నందు కాపర్ వైరు దొంగతనం చేసినట్లు లిఫ్ట్ అధికారులు, చైర్మన్ జనవరి నెలలో మునగాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. ఈ కేసు విచారణ కొనసాగుతుండగా మంగళవారం ఉదయం మునగాల ఎస్ ఐ తన సిబ్బందితో కలిసి జాతీయ రహదారి మొద్దుల చెరువు స్టేజి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలపై వస్తున్న ఐదుగురు వ్యక్తులను అనుమానించి అదుపులోకి తీసుకున్నట్టుగా తెలిపారు. వీరిని విచారించగా ఐదుగురు నల్లగొండ జిల్లా నిడమనూరు మండలానికి చెందిన ముప్పారం గ్రామానికి చెందిన కొంచెం కోటేష్, రూపాని గోపి, రూపాని నాగయ్య, వరికోప్పల శ్రీను, కొంచెం విజయ్ ,వ్యక్తులుగా గుర్తించినట్లు తెలిపారు. వీరు అయిదుగురు నల్లగొండ ,సూర్యపేట జిల్లాలలోని కాలవలపై వేసిన ట్రాన్స్ఫార్మర్లను లక్ష్యంగా చేసుకొని రెక్కి నిర్వహించి కాపర్ వైరును దొంగతనం చేస్తున్నట్లుగా విచారణలో గుర్తించినట్లుగా తెలిపారు. వీరిపై మునగాల, నడిగూడెం ,పెనపహాడ్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదైనట్లుగా తెలిపారు. నిందితులపై గతంలో ఇదే రకమైన కేసులు మిర్యాలగూడెం, వేములపల్లి ,నేలకొండపల్లి, త్రిపురవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సైతం ఐదు కేసులలో నిందితులుగా ఉన్నట్లుగా తెలిపారు. అదుపులోకి తీసుకొని నిందితుల వద్ద నుండి మూడు లక్షల అరవై వేల రూపాయల విలువగల రెండు క్వింటాల 20 కేజీల



కాపర్ వైరు స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. ఐదుగురు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా పనిచేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించి రివార్డ్ అందించారు. కార్యక్రమంలో మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి, ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 50 సర్వేనెంబర్ పై విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు

అనంతగిరి అక్టోబర్ 22( ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని ఖానాపురం రెవెన్యూ సర్వే నంబర్ 50 లో ప్రభుత్వ భూమిని ఆర్డీవో సూర్యనారాయణ, తహశీల్దార్ హిమబిందు విచారణ జరిపినట్లు తెలిపారు.ఖానాపురం ఆవాస గ్రామం అజ్మీర తండాలో ఉన్న ప్రభుత్వ భూమి రెండు ఎకరాలను సర్వేయర్ తో సర్వే చేయించి స్వాధీనం చేసుకుంటామని అన్నారు. ఈ సర్వే నెంబర్ ను ప్రభుత్వ భూమిగా



నిర్ధారణ చేసి హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని మండల అధికారులను ఆదేశించినట్లు ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు. వారి వెంట రెవెన్యూ సిబ్బంది ,రైతులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 24 న జరిగే సభను విజయవంతం చేయాలి

నల్గొండ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి)

పిడిఎస్ యూ విప్లవ విద్యార్థి ఉద్యమానికి 50 వసంతాల పూర్తి చేసుకున్న నేపద్యంలో దేశవ్యాప్తంగా పి.డి.ఎస్.యూ అర్ధ శతబ్దోత్సవాలకు పిలుపునిచ్చిందని అందులో భాగంగా ఈ నెల 24న ఓయూ లో జరిగే సభల పోస్టర్ ను నల్లగొండ పట్టణంలోని డాక్టర్స్ కాలనిలో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ఇంచార్జి ఇందూరు సాగర్,



జిల్లా కార్యదర్శి పోలె పవన్ పాల్గొని మాట్లాడుతూ 50 ఏళ్ల పిడిఎస్ యు విప్లవ ప్రస్థానంలో అనేకమంది విద్యార్థి రత్నాలు బిగి పిడికిలి జెండా కోసం తమ ప్రాణాలు తృణ పాయం చేశారన్నారు,కామ్రేడ్ జార్జి రెడ్డి మతోన్మాద కత్తిపోట్లకి ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో నేల కొరిగాడని గుర్తు చేశారు, కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ,శ్రీపాద శ్రీహరి నాటి ఎమర్జెన్సీ చీకట్లో నాటి నియంతృత్వ పాలకుల తుపాకి తూటాలకు తమ ప్రాణాలని అర్పించారని, కోలా శంకర్, చేరాలు ,రంగవల్లి, స్నేహాలత ,మారోజు వీరన్న, మధుసూదన్ రాజు యాదవ్ , యానాల వీరారెడ్డి, రమణయ్య, సాంబన్న లాంటి ఎందరో వీరులు తమ విలువైన ప్రాణాలని ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి ఇచ్చి సంస్థని సమున్నతంగా నిలబెట్టారని అన్నారు. విద్యార్థి, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు రాజు,సుధా, మహేష్,బాలు, వెంకట్, మాధవ్, సాత్విక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

నల్గొండ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)

విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన నల్లగొండ



మండలంలోని ముషంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మలిగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి(40) వ్యవసాయ పనుల నిమిత్తం ఇటివల కాలంలో బోరు వేసి దానికి సంబందించిన కరెంటు వైర్లు నెలపై పర్చి ఉంచారు ఈక్రమంలో ట్రాక్టర్ దున్నే క్రమంలో నెలపై ఉన్న విద్యుత్ వైర్లను అటుఇటు మార్చేవారు మంగళవారం ఉదయం శ్రీనివాస్ రెడ్డి తన వ్యవసాయ భూమిలో ట్రాక్టర్ సహాయంతో అచ్చు కడుతుండగా తేలి ఉన్న పొలం నుండి వెళ్ళిన సర్విస్ వైరు ట్రాక్టర్ బ్లేడ్ కు తగిలి వుంది మృతుడు మలిగి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇనుప ట్రాక్టర్ బ్లేడ్ ను ట్రాక్టర్ కు తగిలించే క్రమంలో ప్రమాదవస్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెదాడు. ఉదయం పొలానికి వెళ్లిన శ్రీనివాస్ రెడ్డి మద్యాహ్నం వరకు తిరిగి రాలేదు ఫోన్ కూడా ఎత్తలేదు మృతుని భార్య సోదరి కుమారుడిని చూసిరమ్మని చెప్పింది. అతడు బావి వద్దకు రాగానే మృతి చెందిన శ్రీనివాస్ రెడ్డి కిందపడిపోయి ఉన్నాడు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పారు.మృతుడి తండ్రి చెన్నారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ డి. సైదాబాబు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలి

## కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమంలో చేయాలి

## జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

నల్గొండ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి) :

రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా నివారించగలిగితే మనుషుల ప్రాణాలు రక్షించడమే కాకుండా కుటుంబాలను నిలబెట్టిన వారమవుతామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్




కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశం నిర్వహించారు.జాతీయ ,రాష్ట్ర రహదారులు,అలాగే ఇతర రహదారులపై ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను పోలీసు, ఇంజనీరింగ్ అధికారుల సంయుక్త బృందాలు తనిఖీ చేసి సమర్పించిన నివేదిక ఆధారంగా ప్రత్యేకించి పోలీసు అధికారుల సూచనలను మేరకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.వర్షాల వల్ల గుంతలు పడిన అన్ని రహదారులను వెంటనే మరమ్మతులు చేయించాలని, అలాగే రహదారుల మలుపుల వద్ద ముళ్ళపొదలు,చెట్ల కొమ్మలు గుర్తించి తొలగించాలని సూచించారు,పోలీస్ కళాజాత ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి మెడికల్ బృందం,పోలీస్,రెవెన్యూ ఇతర బృందాలతో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారులపై జరిగే రోడ్డు ప్రమాదాలపై సైతం రహదారుల అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు కలిసి పనిచేయాలన్నారు.15 రోజుల్లో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్ల గుంతలు పూడ్చడం,ముళ్ళపోదలు ,చెట్ల కొమ్మలు తొలగించడం పూర్తి చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్ ,జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో అన్ని రహదారులపై తనిఖీ నిర్వహించి ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, అంతేగాక గుర్తించిన ప్రదేశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, సబ్ ఇన్స్పెక్టర్లు సహకారంతో స్పీడ్ బ్రేకర్లు, లైట్లు, స్టాపర్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటన్నిటిని ఏర్పాటు చేసిన తర్వాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు.తనతోపాటు, అడిషనల్ ఎస్పీ డిఎస్పీలు ప్రమాదాలు ఎక్కువగా అవకాశమున్న మండలాలను దత్తత తీసుకొని పనిచేస్తున్నామని, ఇక్కడ మంచి ఫలితాలు వచ్చినందున మరో ఐదు మండలాలను ఎంపిక చేసుకొని పనిచేయడం జరుగుతుందని, రానున్న రెండేళ్లలో జిల్లా మొత్తం కవర్ చేయడం ద్వారా బ్లాక్ స్పాట్స్ లో ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, ఆర్టీవో లావణ్య, పోలీసు అధికారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు.

# జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ అక్టోబర్ 22( ప్రజా జ్యోతి )

జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు సాయంత్రం లోగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన వివిధ అంశాలపై జిల్లా ,మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వానకాలం ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 375 కేంద్రాలు ప్రారంభించేందుకు ప్రతిపాదించడం జరిగిందన్నారు.17% లోపు తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అన్ని కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, తూకం కొలచే యంత్రాలు,తేమ యంత్రాలు,ఇతర అన్ని సౌకర్యాలు ఉండాలని, కలెక్టర్ పునరుద్ఘాటించారు.ఆర్డీవోలు, తహసిల్దారులు వారి పరిధిలోని పత్తి కొనుగోలు కేంద్రాలను తక్షణమే తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని



ఆదేశించారు.అంతేకాక ఆయా ప్రాంతాలలో పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన విషయాన్ని మీడియా ద్వారా రైతులకు తెలియజేయాలని చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర 7521 /- రూపాయలకు కు మించి ప్రైవేటు కొనుగోలు కేంద్రాలలో ధర వస్తున్నట్లయితేనే రైతులు అక్కడ అమ్ముకోవచ్చని,మద్దతు ధర కంటే తక్కువగా ఎవరు అమ్మాల్సిన అవసరం లేదన్నారు.సామాజిక, ఆర్థిక గణనలో భాగంగా గణకులను, పర్యవేక్షకులను తక్షణమే గుర్తించాలని,అన్ని శాఖల నుండి అధికారి స్థాయి ఉద్యోగులను సూపర్వైజర్లుగా, ఇతర ఉద్యోగులను గణకులుగా తీసుకోవాలని,ఉపాధ్యాయులను సోషియ ఎకనామిక్ సర్వే విధులకు తీసుకోవద్దని, అవసరమైతే 25 శాతం మాత్రమే తీసుకోవలసి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు గ్రామాలలో సీజనల్ వ్యాధులు పారిశుధ్యం, మొక్కల పెంపకం పై దృష్టి పెట్టాలని ఈ శుక్రవారం గ్రామాలలో వీటిని తనిఖీ చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా అన్ని స్థాయిల్లో పరిష్కరించి లబ్ధిదారులకు చెక్కులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ- 2025 ముందస్తు కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నందున పెండింగ్ లో ఉన్న 6,7,8 ఫారాలను వెంటనే పరిష్కరించాలన్నారు, వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శనివారం లోపు అర్హులైన ప్రైవేటు, ప్రభుత్వ టీచర్లందరూ ఆన్లైన్ ద్వారా ఫారం-19 లో దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎల్ఆర్ఎస్ లో భాగంగా పట్టణ ప్రాంతాలలో ఈ శనివారం లోపు దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలని అలాగే గ్రామీణ ప్రాంతాలలో సైతం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు.వచ్చే గురువారం నాటికి మొత్తం దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర , సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# పంచాయితీ కార్యదర్శుల జిల్లా ఫోరం ఎన్నిక

## జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పిడమర్తి ఇంద్రబాబు

గరిడేపల్లి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం(టీఎన్జీవో)అనుబంధ



పంచాయితీ కార్యదర్శుల జిల్లా ఫోరం ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పిడమర్తి ఇంద్రబాబు. మంగళవారం సూర్యాపేట జిల్లా టిఎన్జివో కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామ కార్యదర్శి పిడమర్తి ఇంద్రబాబు జిల్లా అధ్యక్షుడిగా,గరిడేపల్లి గ్రామ కార్యదర్శి గుగులోతు నాగేశ్వరావు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, కుతుబ్షాపురం కార్యదర్శి పి.నరసరాజు జిల్లా జాయింట్ సెక్రెటరీ గా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలకు పరిష్కరించడానికి ప్రాధాన్యమిస్తామన్నారు.వీరి ఎన్నిక పట్ల మండలానికి చెందిన అధికారులు హర్షం వ్యక్తం చేశారు.



